www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 27 నవంబర్ 2022

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



పిఎస్‌ఎల్‌వి -సి 54 సక్సెస్..!

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో విజయం సొంతం చేసుకుంది. శనివారం ఉమ్మడి నెల్లూరులో సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి ప్రయోగించిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్‌ఎల్‌వి)సి54 విజయవంతమైంది. ఓషన్ శాట్ (ఇఒఎస్-06) మిషన్ స్థిరకక్ష్యలో చేరింది. బూటాన్, అమెరికా, భారత్‌కు చెందిన 8 ఉపగ్రహాలు వివిధ కక్ష్యల్లో చేరాయి. ఇందుకోసం 2.02 గంటల సుదీర్ఘ రాకెట్ ప్రయోగం జరిగింది. విజయవంతంతో ఇస్రో మరో మైలురాయిని అందుకుంది. ఇప్పటి వరకు 56 పిఎస్‌ఎల్‌వి ప్రయోగాలు జరిగాయి. అందులో 24 ప్రయోగాలు పిఎస్‌ఎల్‌వి ఎక్స్‌ఎల్‌లో జరిగాయి. స్పేస్ రంగంలో ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహిస్తామని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్ తెలిపారు. బూటాన్‌కు భారత్ స్పేస్ రంగంలో సహకరిస్తుందని తెలిపారు.

- ◆కక్ష్యలో 8ఉప గ్రహాలు
- ◆ఓషన్ శాట్-3
- ◆2.05 గంటల సుదీర్ఘ ప్రయాణం
- ◆బూటాన్‌కు భారత్ సాంకేతిక సహకారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పిఎస్‌ఎల్‌వి సి54 విజయవంతమైంది. శనివారం ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రస్తుత తిరుపతి జిల్లాలో షార్‌లో ఒకటో లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం జరిగింది. ఇందులో మన దేశానికి చెందిన 1117 కిలోల బరువు గల ఓషన్ శాట్-3 (ఇఒఎస్-06) ఉపగ్రహంతో పాటు మరో 8 ఉపగ్రహాలను రోదసీలో ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగానికి సంబంధించిన కౌంట్‌డౌన్ శుక్రవారం ఉదయం 10.26 గంటలకు ప్రారంభమై 25.30 గంటల పాటు కౌంట్‌డౌన్ కొనసాగింది. కౌంట్ డౌన్ పూర్తయిన తరువాత మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్‌ఎల్‌వి-సి 54 రాకెట్ శనివారం ఉదయం 11.56 గంటలకు నింగిలోకి దూసుకెళ్లింది. 17 నిమిషాలకు కక్ష్యలోకి చేరిన రాకెట్ అటు తరువాత వివిధ దశల్లో, వివిధ కోణాల్లో ఉపగ్రహాలను ప్రవేశపెట్టింది. ఓషన్ శాట్-3తోపాటు, మరో 8 ఉప గ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఈ ప్రయోగానికి సుమారు 2.02 గంటలకు సమయం పట్టింది. తొలుత ఇండియా-బూటాన్ శాట్ ఉపగ్రహారం (ఇఒఎస్-06) ఉపగ్రహాన్ని , అటు తరువాత ఆస్ట్రోకాస్ట్ 1 నుంచి 4 వివిధ ప్రాంతాల్లో ప్రవేశపెట్టింది. 16.51 కిలోల బరువున్న ఆనంద్‌ను, చివరిగా థ్రైబోలెట్ 1,2 ప్రవేశపెట్టింది. సముద్రంలో అధ్యయనానికి ఇస్రో ఓషన్ శాట్-3 ఉపగ్రహం ఎంతో దోహద పడుతుందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. సముద్రంలో జరిగే మార్పులు, తుపాన్లు, వాతావరణతోపాటు మత్స్యసంపదను అధ్యయనం చేస్తుంది. బూటాన్ తొలిసారి అంతరిక్ష పరిశోధనలో అడుగుపెట్టింది. ప్రధాన బూటాన్‌కు వెళ్లిన సమయంలో బూటాన్‌కు స్పేస్ రీసర్చ్‌లో సహకారం అందిస్తామని ప్రకటించారు. అందులో భాగంగానే బూటాన్ ఈ ప్రయోగంలో బాగస్వామ్యమైంది. ఆ దేశానికి చెందిన అనేక మంది శాస్త్రవేత్తలు, అధికారులు స్వయంగా ప్రయోగాన్ని వీక్షించారు. ఇస్రో అధికారులు పెద్ద ఎత్తున ప్రయోగానికి హాజరయ్యారు. బూటాన్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ మంత్రి ఎంఇ డోనోమనీగో, బూటాన్ న్యూఢిల్లీ అంబాసిడర్ ఎంఇవి. నగీషర్ పాల్గొన్నారు.



నింగివైపు దూసుకు వెళ్తోన్న పిఎస్‌ఎల్‌వి-సి54 రాకెట్

2023 గగన్‌యాత్ర:ఇస్రో ఛైర్మన్

గగన్‌యాత్ర 2023లో నిర్వహిస్తామని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ సోమనాథ్ తెలిపారు. పిఎస్‌ఎల్‌వి-సి 54 విజయవంతమైన తరువాత మీడియా సెంటర్‌లో విలేకర్లతో ఆయన మాట్లాడారు. పిఎస్‌ఎల్‌వి సి-54 రాకెట్‌లో కొన్ని డిజైన్ల మార్పు చేయడం వలన వివిధ కక్ష్యల్లోకి 8 ఉపగ్రహాలను ప్రవేశపెట్టగలిగామని అందువల్లనే ఈ ప్రయోగం రెండు గంటల సమయంలో 8ఉపగ్రహాలను వివిధ కక్ష్యల్లోకి విజయవంతంగా ప్రవేశపెట్టగలిగామన్నారు. గగన్‌యాన్ ప్రయోగించే దానికి అవసరమైనటువంటి అన్ని చర్యలు, పరిశోధనలు చేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో గగన్‌యాన్ విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టేందుకు ఇస్రో సిద్ధమవుతుందని తెలిపారు. అదే విధంగా తమిళనాడు రాష్ట్రంలోని కులశేఖర్ పట్టణంలో చిన్నచిన్న రాకెట్లను ఉపయో గించేందుకు అవసరమైన టువంటి లంచ్ ప్యాడ్‌ని నిర్మించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో భూ సేకరణ కార్యక్రమం పూర్తయిందని, రెండేళ్లలోపు లాంచ్ ప్యాడ్ నిర్మాణం పూర్తి చేసేందుకు ఇస్రో సిద్ధంగా ఉందన్నారు. నావిగేషన్ వ్యవస్థ ద్వారా భారతదేశ ప్రజలకు త్వరలో అన్ని సౌకర్యాలతో అందిస్తామన్నారు. గతంలో ఈ నావిగేషన్ సంబంధించి ఏడు ఉపగ్రహాలను ప్రయోగించడం జరిగిందని తెలిపారు. అవి కొన్ని విఫలమయ్యాయని తెలిపారు. అందువలన ప్రస్తుతం ఈ నావిగేషన్ వ్యవస్థను కేవలం కొన్ని కీలకమైన రంగాలకు మాత్రమే ఉపయోగించడం జరుగుతుందని, భవిష్యత్తులో మరో ఐదు ఉపగ్రహాలను ప్రయోగించి తద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా నావిగేషన్ సిస్టం ఇస్తామని తెలిపారు. వచ్చే సంవత్సరం జి ఎస్‌ఎల్‌వి మార్క్ 3 ద్వారా ఆర్య ఎల్ వన్‌తోపాటు 34 ఉపగ్రహాలను కలిపి ప్రయోగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నామన్నారు. సమావేశంలో మిషన్ డైరెక్టర్ ఎస్ఆర్ బిజూ, యుఆర్ఎస్‌సి డైరెక్టర్ ఎం.శంకరన్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ వి.నారాయణ, విఎస్‌ఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ ఎస్. ఉన్నికృష్ణన్ నాయర్, షార్ డైరెక్టర్ రాజారాజన్, ప్రాజెక్టు డైరెక్టర్ సెల్వీ పాల్గొన్నారు.

జగనన్న కాలనీ నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు :నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. స్థానిక 53 వ డివిజన్ వెంకటేశ్వరపురంలోని జగనన్న కాలనీ లే అవుట్లను అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు. హౌసింగ్ విభాగం డి.ఈ, ఏ.ఈ, సచివాలయం కార్యదర్శులు, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గ్యాస్ గోడౌన్‌ను ప్రారంభించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక ఆటోనగర్ ప్రాంతంలో ఉన్న సివిల్ సప్లై గ్యాస్ గోడౌన్‌ను రాష్ట్ర పౌర సరఫరాల సంస్థలో చోటు చేసుకున్న అవకతవకల వల్ల గత నెల రోజులుగా మూతపడి ఉందని, దాన్ని తిరిగి పునః ప్రారంభించాలని రూరల్ సిఐటియు నాయకులు కోరారు. శనివారం సిఐటియు రూరల్ నాయకులు సివిల్ సప్లై డీఎం సుధాకర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. రూరల్ సిఐటియు కార్యదర్శి కిన్నెర కుమార్ మాట్లాడుతూ. గ్యాస్ డెలివరీ బాయ్స్, గ్యాస్ హమాలీ కార్మికులు25 ఏళ్లుగా ఆటోనగర్ లో ఉన్న సివిల్ సప్లై గోడౌన్‌లో పనిచేస్తున్నారన్నారు. గోడౌన్ నెలరోజుల నుండి మూసివేడయం వల్ల కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. వెంటనే డి ఎం చొరవతో ఆటో నగర్ లో ఉన్న సివిల్ సప్లై గ్యాస్ గోడం ను తెరిపించి కార్మికులకు ఉపాధి కల్పించి వారి కుటుం బాలను ఆదు కోవా లని కోరారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్, కార్యదర్శి వర్గ సభ్యులు దేవతాటి సంపత్ కుమార్ , సిఐటియు నాయకులు కాలేషా, చిట్టిబాబు, గోపాల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పేందుకు వచ్చే ఔత్సాహికులకు అన్ని విధాల ప్రోత్సాహం అందించాలని, సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ జిల్లా పరిశ్రమలు ,ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహిం చారు. పరిశ్రమల స్థితిగతులు- అను మతులు - ప్రోత్సాహకాలపై సుదీర్ఘంగా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పేందుకు 753 దరఖాస్తులు అందగా అందులో 719 ఆమోదించామన్నారు. జిల్లాలో ప్రస్తుతం 9 మెగా పరిశ్రమలు, 30 పెద్ద పరిశ్రమలు, 4148 సూక్ష్మచిన్న మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటయ్యాయన్నారు. ఆయా పరిశ్రమల్లో నిర్ణయించిన మేరకు ఉపాధి అవకాశాలు ఎంతమందికి లభించాయో వివరాలు లేవన్నారు. ఒక నెలలోగా కార్మిక, ఉపాధి కల్పన శాఖ అధికారులు కలిసి కట్టుగా ఆ నివేదిక సమర్పించాలన్నారు. పరిశ్రమల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రత ప్రమాణాలు పాటించాల్సి ఉంటుందన్నారు. 50 పరిశ్రమలు ప్రమాదకరమైనవని గుర్తించినట్లు తెలిపారు. వాటిలో ఇప్పటికే 7 పరిశ్రమలు మూసి వేయబడ్డాయన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

మిగిలిన 43 పరిశ్రమలకు సంబంధించి చెక్ లిస్ట్ ప్రకారం అన్ని తనిఖీలు పూర్తిచేసి డిసెంబర్‌లోగా నివేదికలు అందజేయాలన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మారుతి ప్రసాద్, డిపిఓ ధనలక్ష్మి ,జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్, కార్మిక శాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వర్లు, జలవనరుల శాఖ ఎస్ ఈ కష్ణమోహన్, ఏపీఎంఐపీ పిడి శ్రీనివాసులు, గనులు భూగర్భ శాఖ ఏడి శ్రీనివాసరావు, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత, ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు ఏడి బాలసుబ్రమణ్యం, పరిశ్రమల కేంద్రం ఏ డి శ్రీధర్ బాబు, ఏపీ ఎస్ ఎఫ్ సి బ్రాంచ్ మేనేజర్ మహేష్, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ రాజశేఖర్, పలు పరిశ్రమల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మెరుగైన వైద్యసేవలు

ప్రజాశక్తి-నెల్లూరు : గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని కలెక్టర్ బాబు కెవిఎన్ చక్రధర్ బాబు నూతనంగా ఉద్యోగాలు పొందిన సచివాలయ సిబ్బందికి సూచించారు. శనివారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ కారుణ్య నియామక పత్రాలను సంబంధిత సచివాలయ ఉద్యోగుల వారసులకు అందజేశారు. తొలుత డిపిఒ ధనలక్ష్మి జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ జిల్లాలోని గ్రామ సచివాలయాలలో పనిచేస్తూ రహదారి ప్రమాదాలు, కోవిడ్ వంటి వివిధ కారణాల వలన 19 మంది ఉద్యోగులు మతి చెందారని, వారంతా ప్రొబేషన్ పీరియడ్లో ఉన్న విషయం తెలియజేస్తూ కారుణ్య నియామకం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ ప్రతిపాదనలు పంపారన్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో రాష్ట్రవ్యాప్తంగా అమలయ్యే విధంగా కారుణ్య నియామకాలు చేసుకోవచ్చని ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడుతూ వారు గ్రామ సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, ఉద్యోగుల కుటుంబీకులు పాల్గొన్నారు.

నియామకపత్రాలు అందజేస్తున్న కలెక్టర్

డిఎస్‌పి వీరాంజనేయరెడ్డి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ డిఎస్‌పిగా వీరాంజనేయరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు.1985 బ్యాచ్‌కు చెందిన ఈ అధికారి 2003 నుంచి 2013వరకు సిఐగా సేవలందించారు. 2013లో డిఎస్‌పిగా ఉద్యోగోన్నతి లభించింది.పోలీసు శాఖలో ఇటీవల చోటు చేసుకున్న బదిలీల ప్రక్రియలో భాగంగా రూరల్ డిఎస్‌పిగా నియమిస్తూ డిఐజి ఉత్తర్వూలు జారీ చేశారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -కందుకూరు : కౌశల్ క్విజ్ పోటీలలో కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. పాఠశాలకు చెందిన డి జస్టిస్ విశాల్ 8వ తరగతి, షేక్ జావీద్ 9తరగతి, కే గుణశేఖర్ రెడ్డి 10 తరగతి విద్యార్థులు జిల్లాస్థాయిలో ద్వితీయ స్థానాన్ని పొందారు. ఈ విద్యార్థుల ను జెడి సర్వీస్ మువ్వా రామలింగం చేతుల మీదగా మెమెంటోలు ,సర్టిఫికేట్లు, బహుమతి ప్రదానం చేశారు. వీరు విజయవాడలో డిసెంబర్9న జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొం టారు. విద్యార్థులకు గైడ్ టీచరుగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులైన పేరం శ్రీనివాసరావు వ్యవహరించారు. జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి కైవసం చేసుకు న్నందుకు హెచ్ఎం ద్రోణాదుల అనురాధ, ఉపాధ్యా యులు హర్షం వ్యక్తం చేసి విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

'రెడ్‌క్రాస్'లో కేన్సర్ సర్జరీ విజయవంతం

ప్రజాశక్తి-నెల్లూరు:నగరంలోని ఐఆర్‌సిఎస్ క్యాన్సర్ వైద్యశాలలో హెఐపిఈసి క్యాన్సర్ సర్జరీ విజయవంతంగా పూర్తి చేశామని ఆ వైద్యశాల సిఎంఒ డాక్టర్ టి.లక్ష్మి పేర్కొన్నారు. శనివారం ఆ వైద్యశాలలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమె విలేర్లతో మాట్లా డారు. మహానగరాలలోని కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా నగరంలోని కేన్సర్ వైద్యశాల చికిత్సలు అందజేస్తుందన్నారు. డాక్టర్ ఎం. రమేష్ బాబు మాట్లాడుతూ ఒకరు సుజాతమ్మ 69 సంవత్సరాలు రీ కరెంట్ ప్రైమరీ పెరిటోనియల్ క్యాన్సర్ కు మల్టీ ఆర్గాన్ రిసెక్షన్ సర్జరీ (గర్భసంచి, అండాశయం, పెరుటోనియం , ఒమెన్ టమ్ ,ప్లీహం, రెక్టమ్ , పెద్దప్రేగు, నోడ్స్) చేసి ఈ ఆధునిక పద్ధతిన క్యాన్సర్ కణాలను చంపివేశామన్నారు. డాక్టర్ షరీఫ్ (అనస్తేషియా డాక్టర్) ఆధ్వర్యంలో క్యాన్సర్ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ ఎం. నాగేశ్వరరావు, డాక్టర్ ఎం. రమేష్ బాబు వారి టీమ్ మెంబర్స్ డాక్టర్ ఈ. శైలజ , కీమో థెరపీ డాక్టర్ తేజేశ్వర్ సహకారంతో విజయవంతం చేశామన్నారు. ఈచికిత్స విజయవంతం చేసేందుకు సహకారం అందించిన రేడియో థెరపీ డాక్టర్స్ గీతా ఉషశ్రీ, డాక్టర్ లోకేశ్వరి , మేనేజ్మెంట్ కు అభినందనలు తెలిపారు.

మాలకొండ ఆదాయం రూ. 6 లక్షలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో శనివారం యాత్రికుల సందడి కనిపించింది. యాత్రికులు వివిధ రూపాల్లో సమర్పించిన ఆదాయం రూ. 6,12,683 లక్షలు వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ కెబి శ్రీనివాసరావు తెలిపారు.

నాసిరకంగా అభివృద్ధి పనులు

అధికారుల పర్యవేక్షణ లోపమే కారణం

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు నాసిరకంగా జరుగుతున్నాయి. కాంట్రాక్టర్లు నిబంధనలను పాటించకుండా ఇష్టం వచ్చినట్లుగా పనులు చేయడంతో నెలల్లోనే పనుల్లోని డొల్లతనం బయటపడుతుంది. అభివద్ధి పనులు జరిగే సమయంలో మున్సిపాలిటీలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు వాటిని పర్యవేక్షిస్తున్నారు. కాంట్రాక్టర్లలో ఎక్కువ మంది అధికార వైసిపి కి చెందిన వారు కావడంతో నాసిరకంగా పనులు చేస్తున్న చూస్తూ ఊరుకుండి పోతున్నారు. ఇంజి నీరింగ్ ఉద్యోగులు, మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ కొరవడంతో లక్షల ఖర్చుతో చేసిన సిమెంట్ రోడ్లు, డ్రైన్లు నెలల్లోనే దెబ్బతింటున్నాయి.కాంట్రాక్టర్ క్యూరింగ్ చేస్తున్నారా లేదా అనే విషయం ఇంజనీరింగ్ అధి కారులకు పట్టడం లేదు. కందుకూరు పట్టణం సుల్తాన్ మోహిదిన్‌నగర్‌లో రెండు లక్షల 50వేలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం పూర్తయి రెండు నెలలు కాకుండానే రోడ్డుపై కంకర బయట పడింది. కొద్ది నెలల క్రితం లక్షలతో నిర్మించిన అమలునాధునిపాలెంలోని సిమెంట్ రోడ్డు కూడా నెలరోజులకే దెబ్బతుంది. ప్రజాశక్తి లో వార్త రావడంతో అధికారులు హడావుడి చేసి మళ్లీ నిర్మించారు. కోట్ల రూపాయల ఖర్చుతో పొట్టి శ్రీరాములు బొమ్మ కాడ నుంచి రాళ్లవాగు వరకు నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలోనూ ఇలాంటి అవకతవకలే జరిగాయంటున్నారు. డ్రయినేజీపై వేసిన మూతలు చిన్నపాటి వాహ నాలు ఎక్కిన విరిగి పడిపోతున్నాయి. సుల్తాన్ మోహిదిన్ నగర్ రోడ్డు దెబ్బతిన్న విష యంపై మున్సిపల్ ఎఈ జి లోకేషన్ అడగ్గా యాక్షన్ తీసుకుంటానని ప్రజాశక్తికి చెప్పారు.



నెలరోజులకే కంకర బయటపడిన సుల్తాన్ మోహిదిన్‌నగర్‌లో సిమెంట్ రోడ్డు

ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

వెంకటాచలం : భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకెళ్లాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో కామన్ పీపుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాణం-ప్రజాస్వామ్య వ్యవస్థ పుస్తకా విష్కరణ కార్యక్రమంలో మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి తో కలిసి మంత్రి పాల్గొని మాట్లాడారు. మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, విక్రమ సింహపురి వైస్ ఛాన్సర్ సుందరవల్లి మాట్లాడారు. తొలుత అంబేద్కర్ చిత్రప టానికి మంత్రి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయ ప్రకాష్, కామన్ పీపుల్ ఫౌండేషన్ చైర్మన్ దేవదాస్, సెక్రటరీ మాల్యాద్రి పాల్గొన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి శనివారం నివాళి అర్పించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన మహీధర్ రెడ్డి అంబేద్కర్ సేవలను కొనియాడారు.

టిడిపి ఆధ్వర్యంలో...రాజ్యాంగ దినోత్సవాన్ని టిడిపి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కందుకూరులో శనివారం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నియోజకవర్గ ఎస్‌సి సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులంతా ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. తర్వాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, పిడికిడి రఘునాధరావు, నియోజవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం కూడలిలో రాజ్యాంగ స్ఫూర్తిని చాటేవిధంగా శనివారం కార్యక్రమం జరిగింది. న్యాయవాది ముప్పవరపు కిషోర్ మాట్లాడారు. వైసిపి పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ ఉపాధ్యక్షులు గాండ హరిప్రసాద్; ఎఎడి ఉపాధ్యక్షుడు చనమాల కోటేశ్వం రావు మాట్లాడారు. గేరా మనోహర్, కామాక్షినాయుడు, షేక్ రహీమ్, జడకోటయ్య, మనోహర్ పాల్గొన్నారు. కందుకూరు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు ఇంటూరి సుశీల, మాధవరావు దంపతులు, యం.పి.డి.ఓ పి. విజయశేఖర్, కార్యాలయ సిబ్బంది భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.

గుడ్లూరు : రాజ్యాంగ రూపశిల్పి అంబేద్కర్ ఆశయాలు అందరూ కొనసాగించాలని రాజ్యాంగ స్ఫూర్తితో అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని అందరూ నడవాలని గుడ్లూరు సిఐ సుబ్బారావు అన్నారు. స్థానిక అంబేద్కర్ విగ్రహ ఆవరణలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ రాసిన 126వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా కార్యక్రమం శనివారం జరిగింది ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు.

ఉలవపాడు : స్థానిక జి.వి. ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం, ఎన్.ఎస్.ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్. జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన శనివారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు మునిశంకర స్వామి మాట్లా డారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ వై.సుధాకర బాబు దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు.

వలేటివారిపాలెం:మండలంలోని పోలినేనిపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహిం చారు. హెచ్ఎం సంగా మహేంద్ర మాట్లాడారు. విద్యార్థులకు డ్రాయింగ్ వర్క్, వకృత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులచే మాక్ పార్లమెంట్ నిర్వహించారు. పోకూరులో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

తోటపల్లిగూడూరు :ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నతమైనదని ఎంపిపి ఉప్పల స్వర్ణలత పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం ఘనంగా ఎంపిడిఒ కన్నం హేమలత అధ్యక్షతన జరిగింది. ఈ కార్య క్రమంలో ఎంపిపి ఉప్పల స్వర్ణలత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.వైసిపి కన్వీనర్ ఉప్పల శంకరయ్య మాట్లాడుతూ భారత మొదటి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్‌నేతత్వంలోని రాజ్యాంగ సభ డాక్టర్ బాబాసాహెబ్ అం బేద్కర్ సారధిగా డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు ఏర్పాటు చేశార న్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కోట్లాది ప్రజల ఆశయాలను ప్రతిబింపజేసిందని శంకరయ్య చెప్పారు. ఎంపిడిఒ హేమలత మాట్లాడారు.సర్పంచ్ ఇంగి లేలా వెంకట చైతన్యకుమార్, ఎంపిటిసి శ్రీనివాసులు పాల్గొన్నారు.

పొదలకూరు :ప్రజలందరూ తమ హక్కులు తెలుసుకొని శాంతియుతగా జీవించడమే రాజ్యాంగం యొక్క అసలైన అర్ధమని పొదలకూరు మండల విద్యాశాఖాధికారి సుధీర్ బాబు అన్నారు. శనివారం భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు స్కూళ్లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. తాటిపర్తి హైస్కూల్ హెచ్ఎం పెర్సీ, నావూరు హెచ్ఎం మురళీ పాల్గొన్నారు.

పొదలకూరు :పొదలకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో శనివారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు భారత రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఆ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సిహెచ్ జనార్ధన్ రావు, పచ్చిపాల పెంచలయ్య పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో...

ప్రజాశక్తి-నెల్లూరు : భారత రాజ్యాంగం ద్వారా దేశానికి స్వయంప్రతిపత్తి వచ్చిందని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రఘురామయ్య పేర్కొన్నారు. శనివారం 21వ డివిజన్ ఉమ్మారెడ్డిగుంట ప్రాంతంలో సిపిఎం, డివైఎఫ్ఐ, కెవిపిఎస్ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. రఘురామయ్య రాజ్యాంగం ఆవశ్యకతను వివరించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి ఎన్. రమణయ్య ,ఎన్. రఘురామయ్య లు పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కెవిపిఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎన్ రఘురామయ్య రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్ ,21వ డివిజన్ సిపిఎం శాఖ కార్యదర్శి పోతురాజు శ్రీనివాసులు, డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కండె కోటేశ్వరరావు , డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు డబ్బుకుంట శ్రీనివాసులు, డి సతీష్ పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ఎస్‌పి కార్యాలయంలో:ఎస్‌పి కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్‌పి సిహెచ్ విజయరావు మాట్లాడారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టరేట్ ప్రాంగణంలో.. ప్రభుత్వ ఉద్యోగులందరూ రాజ్యాంగ స్ఫూర్తిని అందిపుచ్చుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబు సూచించారు.శనివారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారిణి వెంకట నారాయణమ్మ, జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మి, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈ రంగ వర ప్రసాద్, డి సి ఓ తిరుపాల్ రెడ్డి, మెప్మా పిడి రవీంద్ర, హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

:నగరంలోని కెఎసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శనివారం ఈ కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ పిఒపి మునిరాజు, పులిచెంచయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నిర్వహించిన వరకట్న నిషేధ సభ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కల్లూరు గురువయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎం.శ్రీనివాసులనాయక్, ఐసిడిసి పిడి సమతలు హాజరయ్యారు. తొలుత భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లక్ష్మి నారాయణ, శ్రీనివాసులు నాయక్ రాజ్యాంగ విశిష్టతను వివరించారు. వక్తత్వ పోటీలు , క్విజ్ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు హిందీ అధ్యాపకురాలు షాజీదా సహకారంతో జిల్లా జడ్జి బహుమతులు అందజేశారు.

డికె జూనియర్ కళాశాలలో..

నగరంలోని డికె ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.వెంకటేశ్వర్లు మాట్లాడారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి.కరుణ కుమారి విద్యార్థులచేత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల లెక్చరర్లు రవీంద్రనాథ్, రమణారెడ్డి, సుబ్బారెడ్డి, పద్మాలక్ష్మి, భారతి, లలిత, శైలకుమారి, కృష్ణతులసి, విజయలక్ష్మి పూర్ణచంద్రకుమారి పాల్గొన్నారు.



కందుకూరులో...

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

ప్రజా శక్తి -గుడ్లూరు :గుడ్లూరు మండల కేంద్రమైన బస్టాడ్ సెంటర్ అవరణంలో కందుకూరు ఎస్ఇబి అధికారులు, మహిళా పోలీసులు, ఎస్.ఐ. పి.రాములు ,హెడ్ కానిస్టేబుల్ ,గ్రామస్తుల ఆధ్వర్యంలో శనివారం మాధకద్రవ్యాల వాడకం, నిషేధంపై అవగాహన నిర్వహించారు.స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సి.ఐ. డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పెద్దల చెడు అలవాట్ల ప్రభావం వల్ల చిన్నపిల్లలు ,విద్యార్థులు, యువకులపై పడు తుందన్నారు. ఇంట్లో ఉన్న పిల్లల ప్రవర్తన అలవాట్లను తల్లిదండ్రులు శ్రద్ధగా పరిశీలించాలని తెలిపారు.

కేంద్రీయ విద్యాలయంలో ఉద్యోగ అవకాశం

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు కేంద్రీయ విద్యాలయలో స్పెషల్ ఎడ్యుకేటర్ ఉపాధ్యాయ పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రవీంద్ర కుమార్ తెలిపారు. స్పెషల్ బిఇడి అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులన్నారు. తా త్కాలిక ప్రాతిపదికన జరిగే నియామకం పట్ల ఆసక్తి కలిగిన అభ్యర్థులు 28న కందు కూరు కేంద్రీయ విద్యాలయలో జరిగే ఇంటర్వ్యూకు నేరుగా హాజరు కావచ్చున్నారు.

నేడు అన్నదానం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని పోకూరులోని ప్రధాన సెంటర్‌లో ఉన్న సినిమా థియేటర్‌లో కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సుమారు వెయ్యి మందికి భోజన ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. సినిమా థియేటర్ యజమాని గట్టమనేని సీతయ్య, టిడిపి సీనియర్ నాయకులు గట్టమనేని సుబ్బారావు, ఆలూరి రాములు, మాజీ ఎంపిటిసి పొడపాటి నరశింహం, గట్టమనేని శ్రీనివాసులు, ఎండ్లూరి మోషే, రాజేష్, పి ప్రసాద్, పోకూరు సర్పంచ్ పర్రె కనకరత్నం, జగదీష్, అంకయ్య, గ్రామస్తుల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవదారి బాబురావు తెలిపారు. దివంగత కృష్ణ కుమారుడు మహేష్‌బాబు సినిమాను ఉచితంగా ప్రదర్శిస్తున్నట్లు ప్రకటించారు.

రైతులకు సూచనలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ప్రస్తుతం రబీ సీజన్లో జింక్ లోపం లక్షణాలు అధికంగా కనిపిస్తున్నాయని మండల వ్యవసాయ శాఖ అధికారిణి యు గీతాకుమారి తెలిపారు.శనివారం ఆమె మండలంలో వరినారు మడులను పరిశీలించారు. గీతాకుమారి మాట్లాడుతూ వరి నారు ఆరోగ్యంగా పెరగాలంటే జింక్ లోపాన్ని సవరించుకోవాలని సూచించారు. నాట్లు వేయటానికి 15 రోజుల ముందే పొలాన్ని దమ్ము చేయుట ప్రారంభించి రెండు మూడు దఫాలుగా మురుగ దమ్ము చేయాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి -గుడ్లూరు :మండలంలోని బసిరెడ్డిపాలెంలో విజయవాడకు చెందిన హెల్ప్ హాస్పిటల్ డాక్టర్ జ్వాలా సాయి ఆధ్వర్యంలో శనివారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. గుండె జబ్బులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడానికి అవసరమైన సూచనలను వైద్య సిబ్బంది తెలిపారు. 80 మందికి గుండె సంబంధిత వ్యాధులపై పరీక్షలు నిర్వహించారు. పదిమందిని విజయవాడ హెల్ప్ హాస్పిటల్‌కు వెళ్లాలని అనుమతి పత్రాలు అందజేశారు. హరికష్ణ సాయి పాల్గొన్నారు.

బాధితురాలికి ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని కలవళ్ల గ్రామ ఎస్‌సి కాలనీలో నివాసముంటున్న కూనిపోగు మార్క్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కందుకూరు నియోజకవర్గ టిడిపి క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి తనవంతు సాయంగా వైద్యఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయాన్ని శనివారం గ్రామానికి వెళ్లి అందజేశారు. ఎస్సీసెల్ అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు, మండల తెలుగుయువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి, ప్రధాన కార్యదర్శి గురిజాల బెంజిమెన్, పుండ్ల పెంచలయ్య, నాని పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న దృశ్యం

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-కావలి : పట్టణంలో ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా వ్యవహరించే ప్రయివేటు విద్యా సంస్థలను నడుపుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని శనివారం ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఎంఇఒ కార్యాలయంలో కో ఆర్డినేటర్ డి.మయూ భార్గవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డైఫై పట్టణ కార్యదర్శి, ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ అధ్యక్షులు పి.పెంచలనరసింహం, పి.అజయ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ, డివైఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విరివిగా సంక్షేమ పథకాలు : ఆదాల

ప్రజాశక్తి-అల్లూరు : పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో విరివిగా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారని నెల్లూరు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని బీరంగుంట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోలేరమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేపట్టారు. తదుపరి నార్త్ మోపూరులోని ఆయన స్వగృహంలో పలువురితో సమావేశమై చర్చించారు. కార్యక్రమంలో విజయ డెయిరీ డైరెక్టర్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పవన్ అబ్బులే, మండల ఉపాధ్యక్షుడు గుమ్మడి సురేంద్ర, బీరంగుంట ఉపసర్పంచ్ సాయి, నరసింహారావు తదితరులు ఉన్నారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ముస్లిం శ్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆజాద్ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పురపాలక పరిధిలోని 18వ వార్డులో ఆజాద్ జనరల్ బాడీ సమావేశాన్ని ఆజాద్ మండల కమిటీ కార్యదర్శి పి.యస్దానిబాషా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని శ్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అనంతరం 18 వార్డు నూతన కమిటీని ఎన్నుకున్నారు. వార్డు కార్యదర్శిగా పి.మస్తాన్, అధ్యక్షులు గా ఎస్‌డి.జిలానీ, మరో 20 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పిఎంపికి డిఎంహెచ్‌ఒ పరామర్శ

ప్రజాశక్తి-కావలి : జలదంకి మండలంలోని 93 మైల్ సెంటర్‌లో ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకొని ఇంటివద్ద ఉన్న చిన్నినాటి మిత్రుడు, మాజీ గ్రామ సర్పంచ్, కావలి డివిజన్ పిఎంపి అధ్యక్షుడు పిడుగు వెంకట రమణయ్యను శనివారం డిఎంహెచ్‌ఒ డాక్టర్ మల్లి పెంచలయ్య పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి, యోగ క్షేమాలు విచారించి, ధైర్యంగా ఉండాలని, సమయానికి మందులు వాడుకుంటూ, మంచి ఆహారం తీసుకుంటూ, విశ్రాంతి తీసుకోవాలని సలహాలు, సూచనలు చేశారు. జవహర్ భారతి డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ ఆర్.మాల్యాద్రి, ఎల్.ఐ.సి అధికారి పి.మాల్యాద్రి, జలదంకి పి.హెచ్.సి. వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా పిఎంపి అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, కావలి డివిజన్ పిఎంపి గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, లోకేశ్వర నాయకులు ఎం.మాలకొండారెడ్డి, జిల్లా పిఎంపి నాయకులు ఓ.మస్తానయ్య, జి.శేషయ్య, ఎస్.ప్రసాద్, షేక్ జిలానీ బాషా, డి.వి.సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలు పరిశీలన

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలో సాగులో ఉన్న వరి పొలాలను శనివారం మండల వ్యవసాయాధికారి పి.వెన్నారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం బీపిటి 5204 రకం విత్తనాలు ఎక్కువగా సాగు చేసినట్లు తెలిపారు. వరిలో దోమపోటు అగ్గి తెగులు ఉన్నట్లు, నివారణకు సరైనది ఎంచుకుని తగిన మోతాదులో వాడాలని సూచించారు. విఎఎ వెంకటేశ్వర్లు, రైతులున్నారు.

అర్‌ఎస్‌ఆర్‌లో ఘనంగా ఫ్రెషర్స్‌డే

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని ఆర్ఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.ఎస్. రెడ్డి, కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అన్ని విభాగాలుపతులు వి.సునీల్ రెడ్డి, వివి. రామకుమార్, డాక్టర్ జి.శ్రీనివాస్, డాక్టర్ సి వి సుబ్బారెడ్డి, కె.రమేష్, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-సీతారామపురం : మనబడి నాడు-నేడు పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేసేలా పనులు పూర్తి చేయాలని అధికారులను ఎంఇఒ ఎస్‌కె మస్తాన్‌వలి సూచించారు. శనివారం స్థానిక శ్రీ శక్తి భవనంలో మండలంలోని నాడు-నేడు పనులు జరుగుతున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఇఒ, నాన్ అకడమిక్ అధికారి, ఎపిఎం బిడబ్ల్యు సుధాకర్‌రావు సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.సుధాకర్, ఎస్.కొండయ్య ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-సీతారామపురం : స్థానిక ఆదర్శ పాఠశాలలో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. మొత్తం 42 నమూనాలను విద్యార్థులు ప్రదర్శించినట్లు ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జమున తెలిపారు. ఈ నమూనాలను వైద్యాధికారిని సుస్మిత, ఉపాధ్యాయులు విద్యార్థులు సందర్శించారు. ఈ నమూనాల నుండి ఐదు నమూనాలను మండల స్థాయికి ఎంపిక చేసినట్లుగా ఆమె తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి-కొడవలూరు : కోవూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆశీర్వాదం తో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అనుమతితో నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఆశీర్వాదంతో మండలంలోని చెందిన బొడ్డు విజయ్ కుమార్‌ని నెల్లూరు పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శిగా నియమించారు. నియామక పత్రాన్ని మాజీ ఎంఎల్‌ఏ పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఇంటిలో విజయ్ కుమార్ అందజేసి తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం కోవూరు నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థిగా దినేష్‌రెడ్డి గెలుపు కోసం చంద్రబాబుని ముఖ్యమంత్రి చేయడం కోసం పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

చైల్డ్ ఆశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని నార్త్ ఆములూరు పంచాయతీ పరిధి గొల్లపాలెం వద్ద ఉన్న చైల్డ్ ఆశ్రమంలో శనివారం కావలి ఎంపిసి చైర్మన్ మన్నెమాల సుకుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మనమరాలు మానవిక జన్మదినం సందర్భంగా ఆశ్రమానికి విచ్చేసి అందరితో గడపడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో మండల వైసిపి ప్రధాన కార్యదర్శి సామంతుల సురేష్ రెడ్డి, నార్త్ ఆములూరు సర్పంచ్ షేక్ కరిముల్లా భాషా తదితరులు పాల్గొన్నారు.

మాగుంట సుబ్బరామిరెడ్డి జయంతి

ప్రజాశక్తి-కావలి : పేదల పాలిట పెన్నిధి, ఐదుగురు బాలికల వద్యా సంక్షేమమే ధ్యేయంగా తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన మహనీయుడు మాగుంట సుబ్బరామిరెడ్డి 75వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాగుంట కుటుంబ అభిమాని షేక్.రఫీక్ ఆధ్వర్యంలో స్థానిక ఆటోనగర్ బస్టాండ్ వద్ద ఉన్న మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాగుంట సుబ్బరామిరెడ్డి-పార్వతమ్మ మనవడు జూనియర్ మాగుంట సుబ్బరామిరెడ్డి పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. షేక్.రఫీక్, బిసి ఫ్రంట్ రాజకుమార్, ఎర్ర మాలి, జంపాని రాఘవులు, ఏటూరి కిష్టారెడ్డి, గుండం ప్రసన్న ఆంజనేయులు, వండిటి కామరాజు నాయుడు, రాజశేఖర్, తోట శ్రీహరి సుగుణ కుమార్‌రెడ్డి, మురళీ, మదలి జనార్దన్ హుస్సేన్, నవాజ్‌ఖాన్, తిరివీధి ప్రసాద్, పర్వీన్ జానిమియా, రహీమ్ బేగ్, దస్తగిరి బాషా, రావులకొల్లు బాలకృష్ణ ఇంటూరి శ్రీహరి, ఉనుమలశెట్టి వాసు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఉదయగిరి : 'మన కోసం మనం ఇదేమి ఖర్మ' అనే వాల్ పోస్టర్లను ఆవిష్కరించి డిసెంబర్ 1న నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి, మాజీ జెడిపి చైర్మన్ చెంచలబాబు పేర్కొన్నారు. శనివారం ఆయన అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. మండల అధ్యక్షుడు బయన్న, రాష్ట్ర మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, మాజీ జెడ్‌పిటిసి కలికిజి జ్యోతి, సీనియర్ టిడిపి నాయకులు ఓబుల్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, మండల బిసి అధ్యక్షులు నరసింహులు, ఎస్‌సిసెల్ నాయకులు రాజు, మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు, వెంకటస్వామి, మండల ఉపాధ్యక్షులు చల్లకొలను రమణయ్య, బిసి నాయకులు నరసింహారావు, మహబూబ్‌బాషా, వెంకటేశ్వర్లు, మహేశా నాయకులు అరుణమ్మ, రామ్‌ఖాన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నాయకుల ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' అనే వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టిడిపి పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సంకర పెంచలరావు, మండల కార్యదర్శి విజయకృష్ణయ్య, తోడేటి వెంకయ్య, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, షబ్బీర్, మారుతినాయుడు, తదితరులున్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఆత్మకూరురూరల్ : మండలంలోని బోయిలచిరివెళ్లలో నాడు-నేడు కార్యక్రమం లో భాగంగా నూతన అంగన్వాడీ నిర్మాణ పనులను మండల పరిషత్ అధ్యక్షులు శేఖ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడిఒ శ్రీనివాసులు కలసి పరిశీలించారు. శనివారం ఆయన నూతనంగా రూ.16లక్షల వ్యయంతో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేసి గ్రామస్తులకు అంగన్వాడీలో మెరుగైన సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వి.వెంకటేశ్వర్లు, యమమేధకుల సర్పంచ్ ఎం.సతీష్, వైసిపి నాయకులు హజరతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తీరంలో 'పునీత్ సాగర్ అభియాన్'

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : పల్లిపాలెం సముద్ర తీరంలో శనివారం కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, వ్యాయామ ఉపాధ్యాయులు కె.అరోరా, ఉపాధ్యాయులు ఉమామహేశ్వర, రజని, శుభ రత్నమ్మ, తదితరులున్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించిన గొప్ప నాయకుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని మండల ఎస్‌టి సెల్ అధ్యక్షులు దాసరి పోలయ్య పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని పాతబస్టాండ్ సెంటర్ వద్ద భారత రాజ్యాంగాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి విరివి పుష్పాలు సమర్పించారు. కార్యక్రమంలో దళిత నాయకుడు ముసలి నవీన్, ఎల్లు సాల్మన్‌రాజ్, బాపట్ల సత్యనమ్మ, గిరి, విజయ్ కుమార్, మైనంపాటి రమణయ్య తదితరులున్నారు.

బిట్రగుంట : బోగోలు మండల కేంద్రమైన బోగోలు బజారు సెంటర్లో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల పరిరక్షణ సమితి బోగోలు మండల ప్రెసిడెంట్ షేక్ నూరుద్దీన్, ప్రకాశం జిల్లా చైర్మన్ సునీల్ మాట్లాడారు. మానవ హక్కుల పరిరక్షణ సమితి బోగోలు మండల వైస్ ప్రెసిడెంట్ బత్తల రవిచంద్ర, సెక్రటరీతోట.సుధీర్ పాల్గొన్నారు.

సీతారామపురం : రాజ్యాంగ దినోత్సవ వేడుకలు మండలంలోని స్థానిక కోమటిదిన్నెల ప్రాథమిక పాఠశాలలో ఎంఇఒ మస్తాన్ వలి, స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళా సమాఖ్య కమిటీ అధ్యక్షుడు ఎస్.జనార్దన్, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పి.సుధాకర్, మారంరెడ్డి పల్లి సచివాలయంలో స్థానిక నేత గాజులపల్లి చంద్రారెడ్డి, శ్రీ శక్తి భవనంలో డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం బిడబ్ల్యు సుధాకర్‌రావు, ఎపి ఎం సుభాషిణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగా యి. మాజీ ఎంపిపి ఎస్.అబ్బాస్, సర్పంచి కె.శ్యామ్, పంచాయతీ కార్యదర్శి ఖాదర్ పాషా, ఉపాధ్యాయులు కె.రవి, ఎవి రమణ య్య రామకృష్ణంరాజు, తదితరులున్నారు.

అనంతసాగరం : రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివ్వాళు లర్పించారు. ఈ సందర్భంగా జెవివి నాయకులు వేము పెంచలయ్య, సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడారు.

పలుచోట్ల రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కార్యక్రమంలో టిడిపి అధ్యక్షులు నర్ర రవీంద్రరెడ్డి, జెవివి నాయకులు సుధాకర్, హెల్త్ సూపర్‌వైజర్ తాతికొండ ప్రసాద్, గ్రంథాలయ అధికారి నారాయణ, కరెంట్ యూనియన్ నాయకులు మాధవ్, ఎస్.కె. కిరణ్, వెంకట రమణ, మాజీ సర్పంచ్ కత్తి వెంకయ్య, జాన్సన్, శీనయ్య, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సంగం శాఖా గ్రంథాలయంలో 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు. సంగం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై కూర్చుని నిరసన తెలియజేశారు.

కావలి : భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం ట్రంక్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వద్ద రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనమైన నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, మొగిలి కల్యాణ్, మాదాల శ్రీనివాసులు, షేక్.మస్తాన్, దార శివకుమార్, షేక్ రఫీఅహ్మద్, కోట రమేష్, కత్తి ఆదిశేషయ్య, పఠాన్ అసిఫ్, ఆత్మకూరుపు సూర్యప్రకాష్, శాంతికుమార్, ప్రతాపరెడ్డి, వసుపులేటి పద్మ, అహ్మద్, మద్దూరి రవి, వల్లపు కుమార్, జగటారు మాల్యాద్రి, వర్థినేని వెంకటేశ్వర్లు నాయుడు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పేటలోని ఉన్నత పాఠశాలలో శనివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అబ్దుల్ సుకుర్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

నెల్లూరు రూరల్ మండలంలోని సజ్జాపురంలో గ్రామంలోని ఎంపిపియుపి పాఠశాలలో శనివారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. తాటిపర్తి యువసేనాభిమాన్యు వేదిక అంబేద్కర్ వేషధా రణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు కె.వసంతలక్ష్మీ, కె.అన్న పూర్ణ, పి.కోమల, పి.సుబ్రమణ్యం, బి.ఇమ్మాన్యు యేల్, విద్యా కమిటీ చైర్మన్ తాటిపర్తి పెంచలకోటి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరురూరల్ : డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి అందజేసిన రాజ్యాంగం ఆమోదం పొందిన రోజును స్మరించుకోవడం ఆనందంగా ఉందని మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కె.వి.శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌సిసెల్ అధ్యక్షుడు కొండా వెంకటేశ్వర్లు, సంక్షేమ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాపరెడ్డి ఐంద్రాది వెంకటసుబ్బరామిరెడ్డి మాట్లాడారు. కౌన్సిలర్లు శోభల తిరుపతమ్మ, కొండ స్వర్ణమ్మ, వైసిపి నాయకులు సయ్యద్ జమీర్, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, వీరపురెడ్డి సుదర్శన్ రెడ్డి, తోడేటి మణి, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయగిరి : మండలంలోని పలుచోట్ల భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తమ క్యాంప్ కార్యాలయంలో, ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, శకునాలపల్లి సచివాలయంలో, కల్లూరి వెంకటేశ్వర రెడ్డి, చెంచు బాబు అతిథి భవనంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చెంచల బాబు, గండిపాలెం రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ నాయకులు జరీదు జాను ఆధ్వర్యంలో ఎస్‌సి ఎస్‌టి బిసి మైనార్టీ నాయకులు,ఎంఆర్‌పిఎస్ నూతన నాయకులు, విద్యార్థులు, యువతతో గడ్డం వెంకయ్య, జ్యోతి శ్రీనివాసులు లియాకత్ కిషోర్ తదితరులు రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ మురహరి హుస్సేన్, పట్టాభి డైరెక్టర్ గడియాల్ల ఎఫ్సైని, వార్డు మెంబర్ ఉప్పుటూరు శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

కోవూరు : భారత రాజ్యాంగ ఆమోద దినోత్స వాన్ని పురస్కరించుకొని జనమ డుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు,కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పవన కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో లైబ్రరీ యాసిన్ బాషా, అర్థశాస్త్ర అధ్యాపకులు మస్తాన్‌వలి, ఆంగ్ల అధ్యాపకులు సుచరిత, వాణిశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.

డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో : డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పూలమాలవేసి రాజ్యాంగం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్‌ఐ గ్రామ కమిటీ అధ్యక్షులు కాకి వెంకటరమణ, పోతిరెడ్డిపాళెం కార్యదర్శి జక్కల శ్రీనివాసులు మాట్లాడారు. స్వర్ణ రాము, జక్కల రాజశేఖర్, కుండా విష్ణు, కాకి రాఘవేంద్ర, అరవ విజయ్ కుమార్, గరికపాటి శ్రీనివాసులు, తాళ్ల రాజేష్, జ్యోతి లక్ష్మీనారాయణ, ఇంగ్లాల ప్రేమ్ కుమార్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరు : స్థానిక మండల పరి షత్ కార్యాల యంలో రాజ్యాంగ దినోత్సవం పురస్క రించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం నివాళు లర్పించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

బిట్రగుంట : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ వై.విజయలక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కావలి : శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో శనివారం రాజనీతి శాస్త్రం విభాగం అధిపతి బి.మోహన్‌రావు ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.జానకిరామ్, అధ్యాపకులు బి.కొండలరావు, కాంతారావు, మహమ్మద్‌రఫీ, విద్యార్థులు పాల్గొన్నారు. వక్తృత్వ పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు.

కావలి : కావలి విశ్వోదయ బాలికోన్నత పాఠశాలలో 74వ రాజ్యాంగ దినోత్సవం ప్రధానోపాధ్యాయిని పి.లక్ష్మీమాధవి అధ్యక్షురాలిగా, సోషల్ స్టడీస్ క్లబ్ నిర్వాహకురాలు మహాలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యవక్తగా కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పిఇటి రాజ్యలక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

మర్రిపాడు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 73వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్ హనుమంత రాజు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పిఒ చెన్న కృష్ణయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు చేయాలి : పిడిఎఫ్

మాట్లాడుతున్న వెంకటేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో సిపిఎస్ రద్దు చేస్తానని చెప్పారని కానీ, ఇంతవరకు ఇచ్చిన మాటను నెరవేర్చక పోవడం చాలా శోచనీయమని పిడిఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. పట్టణంలోని పలు పాఠశాలలు కళాశాలలో యాజమాన్యాలను కలిశారని, వారందరూ పాజిటివ్ దృక్పథంతో ఉన్నారన్నారు. ప్రయివేట్ స్కూల్ యాజమాన్యాలను కూడా ప్రభుత్వం ఇబ్బందికి గురి చేస్తుందని తెలిపారు. పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపిస్తే ఉద్యోగులకు, నిరుద్యోగులకు అండగా ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తుందన్నారు. యుటిఎఫ్ నాయకులు శివయ్య, గంగాధర్, విశ్రాంతి ఉద్యోగి ఎల్ కృష్ణప్రసాద్, వాగాల శ్రీహరి, తదితరులున్నారు.

డాక్టర్ ఉమాచంద్‌పై అసత్య ఆరోపణలు

మాట్లాడుతున్న ఐఎంఎ సభ్యులు

ప్రజాశక్తి-కావలి : స్థానిక పాలడుగు వారి వీధిలో వైద్యవృత్తి చేస్తున్న డాక్టర్ ఎ.ఉమాచంద్ చైనాలో ఎంబిబిఎస్ చదివి, ఎన్‌టిఆర్ మెడికల్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ అండ్ సైన్సెస్‌లో ఎమ్‌డి డిగ్రీని పొంది, తాను చదివిన కోర్సులను మెడికల్ కౌన్సిల్‌లో నమోదు చేసుకుని, పూర్తి అర్హతలతో డిఎంహెచ్‌ఒ అనుమతితో ప్రజలకు వైద్యం చేస్తున్నాడని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఎ.) నిర్ధారించింది. శుక్రవారం డాక్టర్ ఉమాచంద్ మెడిసిన్ చదవకుండానే నకిలీ డాక్టర్‌గా వైద్యం చేస్తున్నాడని మంగిలపూడి వెంకటేశ్వరరెడ్డి అనే వ్యక్తి స్థానిక జర్నలిస్టుక్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఈ నేపథ్యంలో బాధితుడు డాక్టర్ ఉమాచంద్‌తో సహా ఐ.ఎం.ఎ. సభ్యులు శనివారం "జర్నలిస్టుక్లబ్"లో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐ.ఎం.ఎ. గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ ఉమాచంద్ తండ్రి ఆరికట్ల సుధాకర్‌రావుకు, మంగిలపూడి వెంకటేశ్వరరెడ్డికి ఉన్న వ్యక్తిగత తగాదాల నేపథ్యంలో ఈ ఆరోపణలు చేశారన్నారు. కానీ డాక్టర్ ఉమాచంద్ పూర్తిగా క్వాలిఫైడ్ డాక్టరేనని ఐ.ఎం.ఎ. ధృవీకరిస్తుందని తెలిపారు. ఐ.ఎం.ఎ. కార్యదర్శి డాక్టర్ శ్రీధర్, డాక్టర్ వివి.సుబ్బారావు, డాక్టర్ సుధీర్, డాక్టర్ ఎం.రామస్వామి, ఐ.ఎం.ఎ. సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవాలి

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్

ప్రజాశక్తి-కొడవలూరు

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ తెలిపారు. సిఐటియు మండల ఆరో మహాసభ రాజుపాలెం స్కూల్లో శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో అంగన్వాడీలు, ఆశ, ఆటో, హమాలి, భవన నిర్మాణ కార్మికులు సుమారు 150 మంది పాల్గొన్నారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాలని, యజమానులకు అనుకూలంగా మారుతున్న చట్టాలను ఆపాలని, కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు ఇవ్వాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గోనె దయాకర్ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ప్రభుత్వ రంగంలోనే ఉంచాలని, స్కీం వర్కర్లను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని చెప్పారు. 19 మందితో నూతన కమిటీ ఏర్పడింది.

నూతన కమిటీ ఎన్నిక : అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాసులు, నరసింహ, ట్రెజరర్ విజయమ్మ ఎన్నికయ్యారు. ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శామ్యూయేల్, ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు దేవానంద్, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు సరిత, శోభ, ఆటోవర్కర్స్ నాయకులు ఎస్.సురేష్, వెంకటేశ్వర్లు, వెంకయ్య, హమాలీవర్కర్స్ నాయకులు ఎస్.అజయ్‌కుమార్, బి.విజయ్‌కుమార్, జి.సుకుమార్ పాల్గొన్నారు. మహాసభ ప్రారంభంలో సిఐటియు పతాకాన్ని దేవానంద్ ఆవిష్కరించారు.

సిఐటియు మండల మహాసభ

ప్రజాశక్తి-అల్లూరు : మండల కేంద్రంలోని బసవరెడ్డి శంకరయ్య భవనంలో శనివారం సిఐటియు 2వ మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కంచుపాటి విజయలక్ష్మి మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులతో ఆర్థిక వ్యవస్థ పతనమైందని దుయ్యబట్టారు. ఇదేవిధంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో దేశానికి పెనుప్రమాదం పొంచిఉందని తెలియజేశారు. మున్సిపాలిటీ సిబ్బందికి, ఆశావర్కర్లకు, అంగన్‌వాడీలకు, మిడ్డేమీల్స్ నిర్వాహకులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా విజయలక్ష్మీ, కార్యదర్శిగా వెంకయ్య, మరో 15మందితో కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి పెంచల నరసయ్య, నాయకులు షేక్ అబ్దుల్ రషీద్, వెంకయ్య తదితరులున్నారు.

చెరువుల ఆక్రమణలను తొలగిస్తాం..

ప్రజాశక్తి-బిట్రగుంట : మండలంలో ఉన్న చెరువుల ఆక్రమణలను తొలగిస్తామని ఎంపిడిఒ గోవిందరాజులు పేర్కొన్నారు. మండల అధ్యక్షురాలు మేకల సుజాత, జెడ్‌పిటిసి సభ్యురాలు మద్ది బోయిన కీర్తన ఆధ్వర్యంలో ఎంపిడిఒ అధ్యక్షతన మండలంలోని సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిఐటియు మండల కార్యదర్శి చల్ల నరహరి, మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య మాట్లాడుతూ విశ్వనాథరావుపేట పంచాయతీకి వేసిన లేఅవుట్లు నివాసయోగ్యం కాదని, లేఅవుట్‌లో వెనక చెరువు, ముందు పెద్ద కాలవ, మధ్యలో సమాధులు ఉండటంతో వాటిలో ఉండేందుకు ఎవరు యోగ్యత చూపించడం లేదన్నారు. అధికారులు బలవంతంగా వాళ్లను ఇళ్లు నిర్మించుకోవాలని, బెదిరిస్తున్నారని తెలిపారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి విశ్వనాథరావుపేట పంచాయతీకి మంచి స్థలం చూసి లేఅవుట్‌ను వేయాలని కోరడంతో ఎంపిడిఒ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఎ కె సుందర్‌రాజ్, నాయబ్ రసూల్, మండలంలోని ప్రెసిడెంట్లు, ఎంపిటిసిలు, మండలంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

హాస్టల్లో వసతులు కరువు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేటలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో వసతులు కరువయ్యాయనిగిరిజన జాగృతి వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటపతి, గ్రామనేత జై భీమ్ అంబేద్కర్ సేవాదళ్ అధ్యక్షులు బత్తల రవిచంద్ర పేర్కొన్నారు. శనివారం బాలుర వసతి గృహంలో అక్కడున్న విషయాలను పరిశీలించారు. కార్యక్రమంలో గిరిజన నేత జయంపు కనకయ్య, రమణయ్య, పి.ప్రత్యూష్, తదితరులున్నారు.

మతోన్మాద చర్యలను ఖండించాలి

మాట్లాడుతున్న మోహన్‌రావు

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : దేశంలో బిజెపి మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి తన రాజకీయ లబ్ధి చేకూర్చుకునేందుకు ప్రయత్నం చేస్తుందని, ప్రజలందరూ ఏకమై బిజెపి మతోన్మాద చర్యలను ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్‌రావు పిలుపునిచ్చారు. శనివారం ఇందుకూరుపేట సిపిఎం కార్యాలయంలో వారు మాట్లాడుతూ బాబ్రీ మసీదు సంఘటన తదనంతర పరిణామాలు అంశంపై మోహన్‌రావు వివరించారు. అందులో భాగంగా మొదటగా అనారోగ్యంతో మృతి చెందిన ఇందుకూరుపేట శాఖ కార్యదర్శి హుస్సేన్‌ఆమ్మ చిత్రపటానికి మోహన్‌రావు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన మూడు పార్టీలు బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రయోజనాలను సైతం తాకట్టు పెడుతూ బిజెపికి అండదండగా నిలబడడం ఈ మూడు పార్టీలకు సిగ్గుచేటని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం తక్షణమే ఎపి జెన్కో ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.రాజా, సిపిఎం నాయకులు ఎం కోటేశ్వరరావు, సిద్ధవరపు ప్రభాకర్ రెడ్డి, సతీష్ రెడ్డి, చాన్‌బాషా, మనోహర్, కోనేటి వెంకయ్య, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ క్లబ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్పోకెన్ ఇంగ్లీష్ క్లబ్‌ను శనివారం వెంగళరావునగర్ జెడ్‌పి పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు నూర్జహాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో విద్యార్థులు నైపుణ్యంతో పాటు చదవడం రాయడం సులువుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఇంగ్లీషు ఉపాధ్యాయులు జ్యోతి శ్రీనివాసులు, పద్మావతి ముంజీర్ అహ్మద్, మాలకొండయ్య, నాగేశ్వరరావు, హరి, రఫీ షబానా కౌసర్ సుల్తా శ్రీధర్ పాల్గొన్నారు.

మూడోసారి సర్వసభ్య సమావేశం వాయిదా

- అసంతృప్తితో ఎంపిటిసి సభ్యులు

మాట్లాడుతున్న ఎంపిటిసిలు

ప్రజాశక్తి-వింజమూరు : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం జరగాల్సిన సర్వసభ్య సమావేశం మూడోసారి వాయిదాపడింది. దాంతో కొంతమంది ఎంపిటిసి సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపిటిసిలు వారికి కనీసం మర్యాదలు ఎంపిడిఒ కార్యాలయంలో లభించలేదని వారు వాపోయారు. ఎంపిపి వచ్చి సమాధానం చెబితే రిజిస్టర్లలో సంతకాలు చేస్తామన్నారు. ఎంపీపీ మాత్రం ముందు కోరం ఉంటే సమావేశాన్ని ప్రారంభిస్తామన్నారు. ఇంతలోనే ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఎంపిడిఒ కార్యాలయానికి చేరుకున్నారు. కొంతసేపు ఎంపిపితో మాట్లాడి వెళ్లిపోయారు. ఎవరిని పిలిపించి సమావేశం సజావుగా జరిగేటట్లు చూడడంలో విఫలమయ్యారు. ఎంఎల్‌ఎ వెళ్లిన తర్వాత ఎంపిటిసిలు రెండు గంటలు వేచియున్నారు.వారికి జరిగిన అవమానాలను ఎంపిడిఒ ప్రసన్నతో తెలియజేశారు. మాకు నోటీసులు ఇచ్చారు. అందులో ఎంపిపి సంతకం లేదు. మమ్మల్ని భయపెట్టి సమావేశానికి తీసుకువచ్చారని సభ్యులు తెలిపారు. తదనంతరం ఎంపిటిసిలు మీడియాతో మాట్లాడుతూ సభలో 11 మంది సభ్యులు సుమారు రెండు గంటలసేపు ఉన్నామన్నారు. వచ్చి సంతకాలు పెట్టండి అడిగారే కానీ సభలోకి వచ్చి గతంలో తీర్మానాలు ఏరోజైనా సభలో ప్రవేశ పెట్టలేదన్నారు. ఆయన ఆఫీసులోనే కూర్చొని తీర్మానాలు రాసుకునేవాడని అందుకే సభలోనే తీర్మానాలు నిర్ణయించాలని వారు కోరారు. జరిగిన అన్యాయానికి నిరసనగా తమను బెదిరించడంతో రాబోయే రోజుల్లోనైనా తీర్మానాన్ని సభలో ప్రవేశపెడతామని హామీ ఇచ్చి సభను జరపాలని కోరాం. హామీ ఇవ్వలేక ఎంపీపీ ఫలాయనం చిత్తగించారు. మండలంలో ప్రజలతో ఎన్నుకోబడిన నాయకులు పరిపాలించడం లేదన్నారు. సమావేశం జరగకుండా జరిగినట్లు బిల్లు చేసుకునే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఎంపిపి పలుమార్లు ఎంపిడిఒ స్వరూప రాణి గురించి పరిపాలన విధానం బాగాలేదని తెలియజేశామన్నారు. ఆమెను ట్రాన్స్‌ఫర్ చేయమని అడిగామన్నారు.కార్యక్రమంలో 11 మంది ఎంపిటీసీలు ఉన్నారు ఇదే విషయమై ఎంపీపీ మోహన్ రెడ్డిని వివరణ కోరగా సభ జరపటానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ముందు ప్రభుత్వ గైడెన్స్ ప్రకారం వారు రిజిస్టర్లో సంతకం పెడితే కోరం ఏర్పడుతుందని, అప్పుడు మాత్రమే సభలో వారు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి వీలుంటుందన్నారు. సభలో ఫోరం లేనందున సభను వాయిదా వేసినట్లు వివరించారు. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం సభను తప్పుదారి పట్టించలేమని ప్రభుత్వ రూల్స్ ప్రకారమే సభను నడుపుతామని సిఇఒ తెలిపినట్లు తెలియజేశారు. ఎంపిడిఒ వలన కొన్ని సమస్యలు ఎత్తితే ఆమెని బదిలీ చేయించామని తెలిపారు.

ప్రభుత్వ వైఖరిపై అధ్యాపకుల కన్నెర్ర

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నిరంకుశ వైఖరిని అవలంభిస్తుందని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు కడుపు నిండిన వారే కాబట్టి ప్రభుత్వం ఎప్పుడు ఇస్తే అప్పుడు తీసుకొని జీవించాలన్న ప్రభుత్వ వాదనను ఉపాధ్యాయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అన్ని జిల్లాల్లో కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం చేపట్టాలని ఇచ్చిన పిలుపు జిల్లాలో విజయవంతమైంది. జెన్కో నిర్వాసితులకు న్యాయం చేయాలంటూ ఉద్యోగులు, కార్మికులు, స్థానిక ప్రజలు చేస్తున్న ఉద్యమం 313 రోజులకు చేరుకుంది. రాష్ట్ర విభజన సమయంలో కేంద్రం రాష్ట్ర ప్రజలకు చేసిన ఆర్భాటపు హామీలను అమలు చేయాలని, రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, విభజన చట్టాన్ని అమలు చేయాలంటూ నగరంలో వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు విజయవంతంగా సదస్సును నిర్వహించాయి. ఇటీవల నగరంలో కురిసిన వర్షాల కారణంగా అనేక రహదారులు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేని కారణంగా నగరంలోని అన్ని అండర్ బ్రిడ్జీలు మురుగు నీటితో నిండిపోయాయి. ఈ కారణంగా నగరంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని అండర్ బ్రిడ్జిలో టౌన్‌సర్వీసు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎస్‌పి సిహెచ్ విజయరావు ఆదేశాల మేరకు జిల్లాలో పోలీసు అధికారుల పర్యవేక్షణలో నాకా బందీ నిర్వహించారు.

వీ క్ష ణం

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE, GUDUR.
O.S NO: 4 /2019

M.Supriya. ...Plaintiff
Vs
Adapala. Padmakar Reddy. ...Defendant

To,
Adapala. Padmakar Reddy, Son of Dayakar Reddy Veerampalli Village, Manubolu Mandal, SPSR Nellore dt.

Whereas the plaintiff filed the suit against you for recovery of suit amount with subsequent interest basing on the two promissory notes such an amount of Rs 58,000/- under promissorynote Dt: 11-12-2015 and another amount of Rs 50,000/- under promissory note Dt:11-12-2015.As such you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall beaccompanied by some person able to answer all such questions on the 30" day of November 2022 at 10-30 a.m to answer the claim and as he day fixed for your appearance is appointed forthe final disposal of the suit, you must be prepared to produce on that day all the witness uponwhose evidence and all the documents upon which you intend to relay in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the suit willbe heard and determined in your absence.

S.GANGI REDDY, M.A., B.L.,
Advocate for Plaintiff

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన **శ్రీ గంగపట్నం నవీన్ నిశ్చల్,** తండ్రి **సుబ్బయ్య,** డోరు నెం.6-1-430, V.D.O's కాలనీ, ఖాన పురం హవేలి పంచాయితీ, ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం జిల్లా అనువారు ఇచ్చిన వివరములమేరకు యిందు మూలము గా యావన్మంది కి తెలియజేయడమేమనగా:-నా క్లయింట్ ఈ క్రింది షెడ్యూలు దాఖలాఆస్తిని శ్రీమతి మారెడ్డి రామసుబ్బమ్మ గారి వద్దనుండి రిజిష్టర్డు విక్రయపత్రం తేది: 07-08-2008 డాక్యుమెంటు నెం.8655/2008 ద్వారా కొనుగోలు చేసినా రని సదరు మారెడ్డి రామ సుబ్బమ్మ గారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీమతి కొల్లుకుదురు రాజ్యలక్ష్మి గారి వద్ద నుండి రిజిష్టర్డు విక్రయ పత్రం తేది: 10-09-2003 డాక్యు మెంట్ నెం.10055/2003 ద్వారా కొనుగోలు చేసినారని, సదరు కొల్లుకుదురు రాజ్యలక్ష్మిగారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని కొల్లి ధర్మారెడ్డి గారి వద్ద నుండి రిజిష్టర్డు విక్రయ పత్రం తేది: 05-12-1992 డాక్యుమెంటు నెం.6044/1992 ద్వారా కొనుగోలు చేసినారని,సదరు కొల్లి ధర్మా రెడ్డి క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని పెల్లేటి జమున వగైరాల తరపున జ.ప. ఏజెంటు ఆనం వెంకటకృష్ణా రెడ్డి గారి వద్ద నుండి రిజిష్టర్డు విక్రయపత్రం తేది:04-12-1991 డాక్యుమెంట్ నెం.8152/1991 ద్వారా కొనుగోలు చేసినారని, సదరు గంగపట్నం నవీన్ నిశ్చల్ పైతెలిపిన డాక్యుమెంట్లును తేది:30-10-2022న నెల్లూరుసిటీ, ధనలక్ష్మీపురం సెంటర్ వద్ద జెరాక్స్ తీసుకొంటుండగా పై తెలిపిన డాక్యుమెంట్లులో ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు నెం.8152/1991 మరియు 6044/1992 ర్లు పోయినవని చుట్టు ప్రక్కల విచా రించినను ఒరిజినల్ లింకుడాక్యుమెంట్లు కనిపించలేదని చెప్పు చున్నారు. సదరు ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు నెం.8152/ 1991 మరియు 6044/1992 ర్లు ఎవ్వరికైనను దొరికి యెడల పై తెలిపిన నా క్లయింట్ అడ్రస్సు కు గానీ, ఈ క్రింది అడ్రస్సుకు గానీ తెచ్చి ఇవ్వవలసినదిగా కోరడమైనది. మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిపై ఎవ్వరికేని ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఈ పత్రికా ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపల ఈ క్రింది అడ్రస్సుకు లిఖితపూర్వకముగా సరియగు ఆధారములతో తెలుపుకోవలసినది. తదుపరి వచ్చు అభ్యంత రములకు నా క్లయింట్ బాధ్యులు కారు.

ఆస్థి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రి॥డి॥ యిలాకా, నెల్లూరు స॥రి॥లో చేరిన,నెల్లూరు కార్పొరేషన్‌లో చేరిన,నెల్లూరు బిట్ -2 ఏరియాలోని సర్వే నెం.1216రు య4.98 ట్లు భూమి లే-అవుట్ చేయబడి డి.టి.పి. హైదరాబాద్ వారివల్ల యల్.పి. నెం.49/91 రు గా అప్రూవ్ కాబడిన ప్లాను దాఖలా ప్లాట్లు ప్రస్తుతం వార్డు నెం.16-3రు, హరనాథపురం,డోరు నెం. 1133రు సమీపములో కలవు.సదరు ప్లాట్లులో నుండి ప్లాటు నెం.58రు విస్తీర్ణం 38అంకణములా 64చ॥అ॥లు లేక 260. 127 చ॥మీ॥ లు ఖాళీ స్థలమునకు హద్దులు:- తూర్పు :లే అవుట్ రోడ్డు,యీదిశ కొలత40'-00లు,దక్షిణం: ప్లాటు నెం. 59 రులోని పట్టాభిరామిరెడ్డి గారి డోరు నెం.16-3-1133 A1రు గల యిల్లు,యీ దిశకొలత 70'-00లు, పడమర: ప్లాటునెం.65రులోని ఐ.గోపాల్ రెడ్డి గారి డోరు నెం.16-3-11809రు గల యిల్లు,యీదిశకొలత 40'-00లు, ఉత్తరం: ప్లాటునెం.57రు స్థలం,యీదిశకొలత 70'-00లు,యీ హద్దు లలోని 38అంకణములా 64చ॥అ॥లు లేక260.127 చ॥మీ॥ లుఖాళీ స్థలమున్నూ, యిందుకు సంబంధించిన మామూలు రాకపోకల వగైరా యావత్తు యీజ్‌మెంటు హక్కులతోటి.

యస్.వి.విజయలక్ష్మీ, ఎం.కాం., బి.ఎల్.,
అడ్వకేట్,డోర్ నెం.20-1-189,మొదటి అంతస్తు,
సరస్వతి సమాజం ప్రక్కన, మూలాపేట,
నెల్లూరు-524003. సెల్: **98660 22728**